

చిన్నారితో సభకు వస్తున్న ఓ తల్లి

# మీ ఆశీస్సులతో.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..

రైతుల కోసం ఏర్పడ్డది కేసీఆర్ సర్కారు

- సింగూరు నీటిని మెదక్‌కు అంకితం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- గత ప్రభుత్వాలు ఘనపూర్ ప్రాజెక్టును పట్టించుకోలేదు..
- మెదక్ నుంచి ఒక్క ప్రభుత్వ ఆఫీసు తరలిపోలేదు..
- అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్షాలు
- మీసేవ కోసం పనిచేస్తా.. పునరంకితమవుతా...
- మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- మెదక్‌కు రింగ్‌రోడ్ మంజూరు చేయాలని సీఎంకు విజ్ఞప్తి

మెదక్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): మీ ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచానని మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ జిల్లాకేంద్రం లోని సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... 2014లో కేసీఆర్ తనకు టిక్కెట్ ఇచ్చి మెదక్‌కు పంపించారని, ఆయన ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మెదక్‌ను జిల్లా కేంద్రం చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని, జిల్లా కేంద్రమైన తర్వాత సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు రైల్వేలైన్‌ను ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వాల హయాంలో పాలకుల నిర్లక్ష్యంతో ఘనపూర్ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత సింగూరు నీటిని మెదక్‌కు అంకితం చేశారని తెలిపారు. ఘనపూర్ ఆనకట్ట కింద మహబూబ్‌నహర్, ఫత్తేనహర్ కాలువలను ఆధునీకరించి చివరి గుంట వరకూ నీటిని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ చెల్లిందని పేర్కొన్నారు. ఘనపూర్ ఆనకట్ట అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు కేటాయించారని గుర్తుచేశారు. మంజీర, హల్దీవాగులపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి కింద ఉన్న పంట పొలాలను సస్యశ్యామలం చేశారన్నారు. రైతుల సంక్షేమం ఒక్క కేసీఆర్‌కే సాధ్యమని అన్నారు. చిన్నశంకరంపేట, నిజాంపేట మండలాలకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందని, అది కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. మెదక్ నియోజకవర్గం మొత్తం సస్యశ్యామలం అవుతుందని పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.



మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, వేదికపై బీఆర్ఎస్ నేతలు

## ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కడికీ తరలిపోలేదు...

మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న 18 ప్రభుత్వ కార్యాలయాలు సిద్దిపేటకు తరలిపోయాయని ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, పద్మక్క ఉండగా, కేసీఆర్ ఉండగా ఇలాంటి జరగవని, ప్రభుత్వ కార్యాలయాలు మెదక్‌లోనే ఉన్నాయని పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మెదక్ అన్నిరంగాల్లో వెనుకబడిపోయిందని, ఇప్పుడు కావాలనే ప్రతిపక్ష నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారని, రామాయంపేటకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేస్తున్నానని ఆమె తెలిపారు. మెదక్ నియోజకవర్గ ప్రజలు ఆడబిడ్డలా ఆదరిస్తున్నారని, మీసేవ కోసం పనిచేస్తానని, పునరంకితమవుతానని పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు.



సభకు సీఎం కేసీఆర్ ఫేస్ మాస్కులతో తరలివస్తున్న రామాయంపేట వాసులు



అభిమాన నేతను చూసేందుకు పిల్లాపాపలతో..

## మెదక్‌కు రింగ్ రోడ్డును మంజూరు చేయాలి

మెదక్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, గతంలో సీఎం కేసీఆర్ మెదక్‌కు వచ్చినప్పుడు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత మెదక్ పట్టణ రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. మెదక్‌కు రింగ్ రోడ్డును మంజూరు చేయాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్య అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి సభలో సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.



మెదక్ సభలో సీఎం కేసీఆర్, పద్మ కటౌట్లతో...

మెదక్ సభలో ప్రజల జోష్



# మెదక్..గులాబీ తళుక్కు

- మెదక్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్‌సక్సెస్
- తరలివచ్చిన అశేష జనవాహిని
- ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు
- మార్మోగిన జైకేసీఆర్ నినాదాలు
- కిటకిటలాడిన మెదక్ సీఎస్ఐ చర్చి పరిసరాలు
- గులాబీ దండులో జోష్

మెదక్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): మెదక్ పట్టణం జనంతో హోరెత్తింది. పట్టణానికి వచ్చే రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. బుధవారం జిల్లాకేంద్రం మెదక్ పట్టణంలోని సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్‌కు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జనం హాజరయ్యారు. సీఎం కేసీఆర్‌కు అపూర్వ స్వాగతం లభించింది. జై కేసీఆర్.. జై తెలంగాణ అంటూ సభలో యువకులు, మహిళలు నినదించారు. కేసీఆర్, హరీశ్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డి చిత్రాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని మహిళలు, యువత నృత్యాలు చేశారు. సీఎం కేసీఆర్ మళ్లీ రావాలని, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలు నినాదాలు చేశారు.

### కిటకిటలాడిన మెదక్ సీఎస్ఐ చర్చి కాంపౌండ్ ప్రాంగణం..

మెదక్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ప్రజా ఆశీర్వాద సభకు ఊహించని రీతిలో తరలివచ్చిన జనంతో సీఎస్ఐ చర్చి కాంపౌండ్ మైదానం కిటకిటలాడింది. మధ్యాహ్నం 3గంటల వరకే సభా ప్రాంగణానికి ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి కేసీఆర్‌ను కండ్లారా చూసేందుకు నిరీక్షించారు. 5 గంటలకు వేదికపైకి సీఎం రావడంతోనే ఈలలు, కేకలు వేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ అభివాదానికి కేరింతలతో ప్రతిస్పందించారు. గులాబీ దళపతి రాక నియోజకవర్గ ప్రజల్లో జోష్‌ను నింపింది. సభలో మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మెదక్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పి.శశిధర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు సోములు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏకే గంగాధర్‌రావు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, నియోజకవర్గంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.